క్లుప్తంగా

విద్యార్థులకు నేత్ర వైద్యపరీక్షలు



కంటి పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

జి.సిగడాం: డి.అర్.వలస జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు మంగళవారం ఉచితంగా నేత్ర వైద్యపరీక్షలు నిర్వహించారు. ఎన్‌పీసీబీ యూనిట్, డీబీసీఎస్ సమక్షంలో ప్రధానోపాధ్యాయురాలు ఎస్.అరుణకుమారి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో దృష్టిలోపం ఉన్న విద్యార్థులను గుర్తించారు. వైద్యసిబ్బంది రాయి అనసూయ, పొలాసపల్లి గౌరీ తదితరులు పాల్గొన్నారు.

రాయితీపై కిసాన్ డ్రోన్‌ల పంపిణీ



డ్రోన్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ఈశ్వరరావు

ఎచ్చెర్ల : ఇబ్రహీంబాద్‌లోని శ్రీభాగ్యలక్ష్మీ కిసాన్ డ్రోన్ సీహెచ్‌సీ గ్రూపు సభ్యులకు వ్యవసాయ శాఖ రాయితీపై మంజూరు చేసిన డ్రోన్‌ను ఎమ్మెల్యే ఎన్.ఈశ్వరరావు మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ డ్రోన్‌ల ద్వారా నానో యూరియా, నానో డీఏపీ, పురుగు మందులను సులభంగా పిచికారీ చేయవచ్చన్నారు. రాయితీపై మరిన్ని డ్రోన్లు అందజేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, రైతులు పాల్గొన్నారు.

ధర్మాన సోదరులకు కృతజ్ఞతలు



మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావుతో సిరాజుద్దీన్

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): వైఎస్సార్ సీపీ రాష్ట్ర మైనార్టీ సెల్ విభాగం రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా నియమితులైన ఎంఏ సిరాజుద్దీన్ జిల్లా పార్టీ అధ్యక్షుడు, మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్, మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావులను మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీకోసం కష్టపడి పనిచేసినందుకు తగిన గుర్తింపునిచ్చిందుకు ఆనందం వ్యక్తం చేశారు. మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి, రాష్ట్ర మైనార్టీసెల్ అధ్యక్షుడు ఖాదర్ బాషా, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ ఎంఏ రఫీ, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎంఏ బేగ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

జరుగుళ్ల శంకర్‌కు అభినందనలు



శంకర్‌ను అభినందిస్తున్న గొర్లె కిరణ్‌కుమార్

రణస్థలం : వైఎస్సార్ సీపీ రాష్ట్ర బూత్ కమిటీల ప్రధాన కార్యదర్శిగా నియమితులైన జరుగుళ్ల శంకర్‌ను ఎచ్చెర్ల మాజీ ఎమ్మెల్యే గొర్లె కిరణ్ కుమార్ మంగళవారం రణస్థలంలోని పార్టీ కార్యాలయంలో అభినందించారు. ఈ సందర్భంగా కిరణ్ మాట్లాడుతూ కష్టపడినవారికి పార్టీలో తగిన గుర్తింపు లభిస్తుందన్నారు. కార్యక్రమంలో ఎచ్చెర్ల మండల నాయకులు పాల్గొన్నారు.

7న కూర్మనాథాలయం మూసివేత

గార: ఈ నెల 7న చంద్రగ్రహణం కారణంగా శ్రీకూర్మంలోని కూర్మనాథాలయాన్ని మధ్యాహ్నం నుంచి మూసివేస్తామని ఈవో కె.నర్సునాయుడు, ఆలయ ప్రధానార్చకులు సీహెచ్.సీతారామనృసింహాచార్యులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం మధ్యాహ్నం 3.30 నుంచి సోమవారం ఉదయం వరకు మూసివేస్తామని, సంప్రోక్షణ కార్యక్రమాలు ముగిసిన తర్వాత భక్తులను దర్శనాలకు అనుమతిస్తామని పేర్కొన్నారు.

నేడు ఆలయ పాలకమండలి సమావేశం

శ్రీకాకుళం కల్చరల్: బలరామ ప్రతిష్ఠ క్షేత్రంగా పేరుపొందిన ఉమారుద్ర కోటేశ్వర స్వామి దేవాలయం నూతన పాలక మండలి ప్రమాణ స్వీకారం ఈ నెల 3న నిర్వహిస్తున్నట్లు ఈఓ సుకన్య తెలిపారు. పాతబ్రిడ్జి వద్ద దుర్గాదేవి ఆలయ నూతన కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార ఉత్సవం ఈ నెల 3న జరుగుతుందని ఈఓ శ్యామలరావు తెలిపారు.

ఐసీడీఎస్ సేవలపై ఆరా

శ్రీకాకుళం అర్బన్: శ్రీకాకుళంలోని 80 అడుగుల రోడ్డులోని స్త్రీ, శిశు సంక్షేమ శాఖ కార్యాలయాన్ని అసిస్టెంట్ కలెక్టర్ (అండర్ ట్రైనింగ్) పృథ్వీరాజ్‌కుమార్ దొనక మంగళవారం సందర్శించారు. విభాగాల పనితీరు, పథకాలు తదితర వివరాలను ఐసీడీఎస్ పీడీ ఐ.విమలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ నోడల్ అధికారి పి.మణెమ్మ, సీనియర్ అసిస్టెంట్లు కె.రామారావు, సీహెచ్.సురేష్, ఎం.మహేష్ తదితరులు పాల్గొన్నారు.

పేదల పెన్నిధి వైఎస్సార్

- సిక్కోలుపై చెరగని ముద్ర
- మహానేత వర్ధంతి కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నేతలు



రణస్థలం:జె.ఆర్.పురంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేస్తున్న మాజీ ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్

శ్రీకాకుళం (పీఎన్ కాలనీ): వెనుకబడిన సిక్కోలు జిల్లాను అభివృద్ధి చేసేందుకు, వలసల నివారణకు కృషి చేసిన వైఎస్ రాజశేఖర రెడ్డి సిక్కోలుపై చెరగని ముద్ర వేశారని వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్ అన్నారు. వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా మంగళవారం శ్రీకాకుళం ఏడురోడ్ల కూడలిలో వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగం తప్ప సంక్షేమ, అభివృద్ధి కనిపించడం లేదన్నారు. యువ నాయకుడు ధర్మాన రామ్‌మనోహర్ నాయుడు మాట్లాడుతూ రాజన్న రాజ్యం రావాలంటే మళ్లీ వైఎస్సార్‌సీపీని ప్రజలు గెలుపించుకోవాలన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు ఎం.వి.పద్మావతి, మామిడి శ్రీకాంత్, అంధవరపు సూరిబాబు, ఎంవీ స్వరూప్, అంబటి శ్రీనివాసరావు, చింతాడ వరుణ్, గేదెల పురుషోత్తం, గొండు కృష్ణమూర్తి, కొర్ల శిరీష, సాధు వైకుంఠరావు, కరిమి రాజేశ్వరరావు, ముంజేటి కృష్ణ, పొన్నాడ రుషి, ఎంఏ భేగ్, మండవల్లి రవి, పిల్లల రామకృష్ణ, సీపాన వెంకటరావు, మార్పు పృథ్వీ, రౌతు శంకరరావు, సిరాజుద్దిన్, చల్ల శ్రీను, గద్దిబోయిన కృష్ణయాదవ్, శిమ్మ రాజశేఖర్, మూకళ్ళ తాతబాబు, గొండు రఘురాం, ఎండ రమేష్, సీపాన రామారావు, భైరి మురళి, సీపాన రామారావు, టి.కామేశ్వరి, సిహెచ్ భాస్కరరావు, పాపారావు, సీహెచ్ భాస్కరరావు, ఊన్న నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

రణస్థలం: పేద ప్రజల ఆశాజ్యోతి, బడుగు బలహీన వర్గాల ఆరాధ్య దేవుడు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని ఎచ్చెర్ల మాజీ ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. రణస్థలం మండల కేంద్రంలోని జె.ఆర్.పురం పాతపోలీస్ స్టేషన్ వద్ద మంగళవారం వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కిరణ్ మాట్లాడుతూ పేదల గుండెల్లో వైఎస్సార్ చిరస్మరణీయంగా నిలిచి ఉంటారని చెప్పారు. ఆరోగ్యశ్రీ, 108, 104, ఫీజు రీయింబర్స్‌మెంట్, పేదలకు ఇళ్లు, రైతులకు ఉచిత విద్యుత్ ఇలా అనేక సరికొత్త సంస్కరణలు చేపట్టి దేశవ్యాప్తంగా కీర్తిగడించారని కొనియాడారు. తండ్రిని మరిపించేలా తనయుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలన సాగించారని గుర్తు చేశారు. కార్యక్రమంలో నాలుగు మండలాల నాయకులు, వివిధ అనుబంధ విభాగాల అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు. రణస్థలం సామాజిక ఆరోగ్య కేంద్రంలోని రోగులకు వైఎస్సార్‌సీపీ శ్రేణులు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో రణస్థలం మండల పార్టీ అధ్యక్షుడు గొర్లె శ్రీనివాసరావు, రాష్ట్ర యువజన విభాగం సంయుక్త కార్యదర్శి పిన్నింటి సత్యం నాయుడు, జిల్లా రైతు విభాగం అధ్యక్షులు గొర్లె అప్పలనాయుడు, ఎచ్చెర్ల నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులు దన్నాన హరి, సర్పంచ్ బవిరి రమణ, ఉప సర్పంచ్ దన్నాన సీతారాం తదితరులు పాల్గొన్నారు.

జి.సిగడాం : వైఎస్సార్ ఆశయసాధనకు కృషిచేద్దామని జి.సిగడాం మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు మీసాల వెంకటరమణ, మండల పార్టీ అధ్యక్షుడు డోల వెంకటరమణ పిలుపునిచ్చారు. సర్వేశ్వరపురం కూడలి వద్ద వైఎస్సార్ విగ్రహానికి పాలాభిషేకం పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు చందక సతీష్, కుమరాపు శ్రీనివాసరావు, ఎంపీటీసీలు కుమరాపు రమేష్‌నాయుడు, బూటు అప్పారావు, పెద్ది శ్రీనివాసరావు, వైఎస్సార్ సీపీ జిల్లా అధికార ప్రతినిధి పిల్లల శివకుమార్, జిల్లా యువజన కార్యదర్శి బాలి అప్పలసూరి, యూత్ అధ్యక్షులు గేదెల నారాయణ రావు, చిక్కాల ధర్మారావు, ఎంఎంఎస్ మాజీ అధ్యక్షురాలు వాన ప్రమీల, కుమరాపు సన్యాప్పలనాయుడు, మామిడి బలరాం, పల్లేడ సన్యాసిరావు, నాయకులు బత్తుల చంద్రశేఖర్, సత్యనారాయణ, పున్నాన పాపినాయుడు, శ్రీనివాసరావు, కన్నంనాయుడుతోపాటు డీఆర్‌వలస, ముషినివలస, పున్నాం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

రణస్థలం: మండల కేంద్రం లావేరులో వైఎస్సార్ సీపీ శ్రేణులు వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో లావేరు మండల పార్టీ అధ్యక్షుడు దన్నాన రాజినాయుడు, ఎంపీపీ ప్రతినిధి రొక్కం బాలకృష్ణ, జెడ్పీటీసీ సభ్యుడు మీసాల సీతంనాయుడు, వైస్ ఎంపీపీ లుకలాపు శ్రీనివాసరావు, జిల్లా ఉపాధ్యక్షులు బొంతు సూర్యనారాయణ, జిల్లా కార్యదర్శి వాళ్లె దాలినాయుడు, సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రణస్థలం: పతివాడపాలెంలో వైఎస్సార్ విగ్రహానికి ఎచ్చెర్ల వైఎస్సార్ సీపీ నాయకుడు పిన్నింటి సాయి కుమార్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆయనతో పాటు జెడ్పీటీసీ సభ్యుడు టొంపల సీతారాం, సర్పంచ్ రెడ్డి విశ్వేశ్వరరావు, ఎంపీటీసీ పతివాడ సత్యం, నాయకులు చిల్ల వెంకటరెడ్డి, మహంతి చినరామినాయుడు, మహంతి పెదరామినాయుడు, పిన్నింటి లక్ష్మణనాయుడు, కిల్లారి సన్యాసినాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఎచ్చెర్ల : ఇబ్రహీంబాద్‌లో వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సనపల నారాయణరావు నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పార్టీ బూత్ కమిటీ విభాగం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి జరుగుళ్ల శంకరరావు, మండల పార్టీ అధ్యక్షుడు బోర సాయిరాం, పంచిరెడ్డి రాంబాబు, కోటిపాత్రుని హరికృష్ణ, శీరపు శ్రీరామూర్తి, బగ్గు రాజారావు, ముద్దాడ శంకర్ తదితరులు పాల్గొన్నారు. బొంతలకోడూరులో సర్పంచ్ పంచిరెడ్డి రాంబాబు ఆధ్వర్యంలో వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

గార: పేద ప్రజలకు పలు సంక్షేమ పథకాలు అమలు చేసి దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని ఎంపీపీ గొండు రఘురామ్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ గొండు కృష్ణమూర్తి అన్నారు. గార మండల పార్టీ అధ్యక్షుడు పీస గోపి ఆధ్వర్యంలో గారలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ యువజన విభాగం అధ్యక్షుడు మార్పు దుర్గా పృథ్వీరాజ్, ఎస్సీసెల్ విభాగం అధ్యక్షుడు ముంజేటి కృష్ణమూర్తి, అరవల రామకృష్ణ, శిమ్మ ధర్మరాజు, గంగు రామారావు, పాదిలాపు రామజోగి, కోట రామారావు, కోనాడ నర్సింహులు, వజ్జ వెంకటప్పలనాయుడు, అంబటి తాతారావు, మార్పు మన్మథ, గుజ్జల అప్పలరాజు, మార్పు దుర్గా ప్రసాద్, మణి తదితరులు పాల్గొన్నారు. శ్రీకూర్మం ఆర్టీసీ బస్టాండ్ వద్ద వైఎస్సార్ విగ్రహానికి వైఎస్సార్ సీపీ నాయకులు అంధవరపు బాలకృష్ణమూర్తి, పల్ల పెంటయ్యలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కొర్ని గ్రామంలో వైఎస్సార్ విగ్రహానికి సర్పంచ్ పీస గోపి, స్థానికులు నివాళుర్పించారు.



శ్రీకాకుళం వైఎస్సార్ కూడలిలో వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



రణస్థలం: సీహెచ్‌సీలో రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు



జి.సిగడాం: సర్వేశ్వరపురం కూడలిలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న నాయకులు



లావేరులో వైఎస్సార్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న వైఎస్సార్ సీపీ శ్రేణులు



రణస్థలం: పతివాడపాలెంలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న పిన్నింటి సాయికుమార్



ఎచ్చెర్ల: ఇబ్రహీంబాద్‌లో వైఎస్సార్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న నాయకులు



ఎచ్చెర్ల: బొంతలకోడూరులో వైఎస్సార్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న నాయకులు



గారలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



శ్రీకూర్మంలో వైఎస్సార్ విగ్రహం జోహార్లు పలుకుతున్న పార్టీ శ్రేణులు

వరం సేవలు చిరస్మరణీయం



చిన్నారికి పౌష్టికాహారం కిట్టును అందజేస్తున్న ఎమ్మెల్యే శంకర్, వరం కుటుంబ సభ్యులు



వరం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళర్పిస్తున్న వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): అంధవరపు వరాహ నరసింహం ఓ బ్రాండ్ అని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. వరం వర్ధంతి సందర్భంగా శ్రీకాకుళం ఏడు రోడ్ల కూడలి వద్ద వరం చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 100 మంది తలసేమియా వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహారం కిట్లు పంపిణీ చేశారు. వరం విగ్రహానికి కుటుంబ సభ్యులు, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ పైడిశెట్టి జయంతి, అంధవరపు ప్రసాద్, సంతోష్, పైడిశెట్టి బెనర్జీతో కలిసి ఎమ్మెల్యే శంకర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు పైడి వేణుగోపాల్, డాక్టర్ దానేటి శ్రీధర్, మాదారపు వెంకటేష్, కళింగ వైశ్య సంఘం పెద్దలు అంధవరపు సూరిబాబు, అంధవరపు హరినాథ్, అంధవరపు రఘురామ్, వడ్డి శ్రీనివాస్, అంధవరపు సుబ్బారావు, కోరాడ రమేష్, మల్లా కళ్యాణ్ చక్రవర్తి, శ్రీనివాస్ చక్రవర్తి, కింతలి కొండలరావు, సిందిరి కృష్ణారావు, సూరు శంకరరావు, జామి భీమశంకర్, వడ్డి నాగేశ్వరరావు, ఊన్న రమేష్, కోరాడ ఈశ్వరరావు, అంధవరపు వెంకటరమణ పాల్గొన్నారు. దివంగత మున్సిపల్ మాజీ చైర్మన్ అంధవరపు వరం సేవలు చిరస్మరణీయమని వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్ అన్నారు.

– శ్రీకాకుళం నగరంలో వరం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ కళింగవైశ్యకుల విభాగం రాష్ట్ర అధ్యక్షుడు అంధవరపు సూరిబాబు, యువనేత ధర్మాన రామ్ మనోహర్‌నాయుడు, అంధవరపు రమేష్, ఊన్న నాగరాజు, వైశ్యరాజు మోహన్ తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే ఆరోగ్యం



ప్రాజెక్టు వర్క్‌ను పరిశీలిస్తున్న కల్నల్ శశాంక్ కుష్వా

శ్రీకాకుళం రూరల్: ఆరోగ్యానికి పౌష్టికాహారం ఎంతో అవసరమని 14వ ఆంధ్రా బెటాలియన్ కమాండింగ్ అధికారి లెఫ్టినెంట్ కల్నల్ శశాంక్ కుష్వా అన్నారు. మునసబుపేట వద్ద గురజాడ విద్యాసంస్థలోని గాయత్రీ కళాశాలలో మంగళవారం పౌష్టికాహారంపై వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా శశాంక్ మాట్లాడుతూ పౌష్టికాహారం లోపంతో అనేక ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని, తక్కువ ఖర్చుతో ఇంట్లోనే పౌష్టికాహారం ఎలా తయారు చేసుకోవాలో వివరించారు. అనంతరం ఎన్‌సీసీ క్యాడెట్లు రూపొందించిన వీడియోలు చిత్రపటాలను సందర్శించారు. కార్యక్రమంలో కళాశాల అధినేత జి.వి.స్వామినాయుడు, కరస్పాండెంట్ అంబటి రంగారావు, ప్రిన్సిపాల్ కె.వి.వి.సత్యనారాయణ, 14వ ఆంధ్రా బెటాలియన్ అడ్మినిస్ట్రేటివ్ అధికారి ప్రదీప్‌మీనన్ తదితరులు పాల్గొన్నారు.

• జయములివ్వు బుజ్జి గణేశా!



నక్కవీధి ఉమాజఠలేశ్వరుని ఆలయం వద్ద సిద్ధి బుద్ధి సమేత గణపతి కల్యాణ వేడుకలు



మొండేటివీధిలో లక్ష్మీగణపతిని దర్శించుకుంటున్న ధర్మాన ప్రసాదరావు



సంతోషిమాత ఆలయంలో దుర్గాహోమం

వినాయక నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. సామూహిక కుంకుమ పూజలు, హోమాలు, విశేష అలంకరణలు, దీపారాధనలు భక్తిశ్రద్ధలతో జరుగుతున్నాయి. భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి గణనాథుడిని దర్శించుకుంటున్నారు.

– శ్రీకాకుళం కల్చరల్

అపరిచితులతో జాగ్రత్త

గార: అపరిచిత వ్యక్తులతో అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ సీహెచ్.గంగరాజు అన్నారు. మంగళవారం అంపోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నారీశక్తి కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో మాట్లాడారు. బ్యాడ్ టచ్‌పై తల్లిదండ్రులకు సమాచారమివ్వాలన్నారు. పోక్సో చట్టం, బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు.

లావేరు ఎంఈఓగా శ్రీరాములు



శ్రీరాములును అభినందిస్తున్న ఉపాధ్యాయులు

రణస్థలం: లావేరు మండల విద్యాశాఖ అధికారిగా గట్టు శ్రీరాములు నియమితులయ్యారు. ఈయన పొందూరు మండలం నుంచి బదిలీపై వచ్చారు. స్వగ్రామం లావేరు మండలం బుడుమూరు. ఈ సందర్భంగా శ్రీరాములను ఉపాధ్యాయులు, సిబ్బంది అభినందించారు.

విధుల్లో అలసత్వం వహిస్తే చర్యలు

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. శ్రీకాకుళం నగర పరిధిలోని 48 వార్డు సచివాలయాల సిబ్బందితో మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. అన్ని వార్డుల్లో మౌలిక సదుపాయాలు కల్పించేలా చూడాలన్నారు. సమావేశంలో కమిషనర్ పి.వి.వి.డి ప్రసాద రావు, ఎంఈ శ్రీనివాసరావు, మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ సుధీర్ పాల్గొన్నారు.

రిమ్స్ కళాశాల ప్రిన్సిపాల్‌గా అప్పలనాయుడు

శ్రీకాకుళం: నగరంలోని రిమ్స్ వైద్య కళాశాల ప్రిన్సిపాల్‌గా డాక్టర్ అప్పలనాయుడును నియమిస్తూ ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈయన ప్రస్తుతం విజయనగరంలోని మహారాజా వైద్య కళాశాలలో ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు. ప్రస్తుత ఇన్‌చార్జి ప్రిన్సిపాల్‌గా పనిచేస్తున్న డాక్టర్ పద్మశ్రీ నుంచి బుధవారం బాధ్యతలు స్వీకరించనున్నారు.

క్రీడాభివృద్ధికి కృషి

శ్రీకాకుళం రూరల్: క్రీడాకారులను ప్రోత్సహించి క్రీడాభివృద్ధికి కృషి చేస్తామని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. మంగళవారం పాత్రునివలసలో ఆంధ్రాక్రికెట్ అసోషియేషన్ ప్రతినిధులు, అధికారులతో కలిసి క్రికెట్ స్టేడియం నిర్మాణాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రికెట్ అభివృద్ధిలో భాగంగా మినీ స్టేడియాన్ని నిర్మించే దిశగా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో అసోషియేషన్ ప్రతినిధులు, క్రీడాకారులు, నాయకులు పాల్గొన్నారు.

డీఎస్సీ విజేతకు సత్కారం



ధర్మారావును సత్కరిస్తున్న విశ్వబ్రాహ్మణ సంఘం ప్రతినిధులు

జి.సిగడాం: రాష్ట్ర స్థాయిలో డీఎస్సీ పీజీటీ (తెలుగు) విభాగంలో ఒకటో ర్యాంకు సాధించి ఉపాధ్యాయ కొలువుకు ఎంపికైన పట్నాన ధర్మారావు విశ్వబ్రాహ్మణులకు మంచి పేరు తీసుకొచ్చారని విశ్వబ్రాహ్మణ సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు సింహాద్రి ధనుంజయ ఆచారి కొనియాడారు. మంగళవారం పొందూరు–జి.సిగడాం గ్రామాల సమీపంలోని కంచికామాక్షి ఆలయం ప్రాంగణంలో వాండ్రంగి గ్రామానికి చెందిన పట్నాన ధర్మారావు, తల్లిదండ్రులు, తిరుపతిరావు, సరస్వతిలను మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్ని కష్టాలు ఎదురైనా వెనక్కి తగ్గకుండా రాష్ట్ర స్థాయిలో సత్తాచాటిన ధర్మారావును యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో పొందూరు–జి.సిగడాం మండలాల విశ్వబ్రహ్మణ సంఘం అధ్యక్షులు కొండపల్లి రమణ, అప్పలరాజు, చంద్రరావు, ఉమామహేశ్వరరావు, నాగేశ్వరరావు, వెంకటేష్, మధు, శ్రీనివాసరావు, సత్తెరాజు, సురేష్, హరిబాబు, మణికంఠ, మన్మధరావు తదితరులు పాల్గొన్నారు.

చట్టాలతో రక్షణ



మాట్లాడుతున్న న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి హరిబాబు

రణస్థలం: షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల రక్షణకు పలు చట్టాలు అందుబాటులో ఉన్నాయని సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.హరిబాబు అన్నారు. కోష్ట గ్రామంలో మంగళవారం న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పౌరుడు స్వేచ్ఛగా జీవించడానికి రాజ్యాంగం ప్రాథమిక హక్కులు కల్పించిందని, వీటికి భంగం కలిగితే న్యాయ సేవాధికార సంస్థ సహాయాన్ని పొందవచ్చునని చెప్పారు. కార్యక్రమంలో అడ్వకేట్ జి.ఇందిరా ప్రసాద్, జె.ఆర్.పురం ఎస్సై ఎస్.చిరంజీవి, సచివాలయ సిబ్బంది పి.జగన్నాథరావు, పి.అసిరినాయుడు పాల్గొన్నారు.

మాకొద్దీ మందుషాపు!


- కలెక్టర్ గ్రీవెన్స్‌సెల్‌లో వినతిపత్రం అందించిన తెప్పరేవు గ్రామస్తులు
- మందుబాబుల ఆగడాలు భరించలేకపోతున్నామని ఆవేదన



జిల్లా పరిషత్ కార్యాలయం వద్ద నిరసన తెలియజేస్తున్న తెప్పరేవు గ్రామస్తులు

శ్రీకాకుళం పాతబస్టాండ్/శ్రీకాకుళం (పీఎన్ కాలనీ): మద్యం షాపు ఏర్పాటు చేయడం వల్ల మందుబాబుల ఆగడాలు భరించలేకపోతున్నామని ఎచ్చెర్ల మండలం పొన్నాడ పంచాయతీ తెప్పరేవు గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పొన్నాడ బ్రిడ్జి నుంచి గ్రామంలోకి ప్రవేశించే ప్రధాన రహదారి పక్కన వైన్ షాపును తక్షణమే తొలగించాలని గ్రామస్తులు ఇటీవల కలెక్టర్ గ్రీవెన్స్‌సెల్‌లో ఫిర్యాదు కూడా చేశారు. మందుబాబులు ఉదయం 7 గంటల నుంచి అర్ధరాత్రి వరకు మద్యం సేవిస్తూ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని వాపోతున్నారు. వాహనాలను రోడ్డుపైనే పార్కింగ్ చేస్తూ ఇతర వాహనచోదకులకు, పాదచారులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నారని, విద్యార్థులకు తీవ్ర ఇబ్బంది కలిగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మందుబాబులతో పాటు గంజాయి బ్యాచ్‌లు చేరడంతో సాయంత్రం దాటితే గ్రామానికి వచ్చేందుకు భయపడుతున్నామని వాపోతున్నారు. ఖాళీ మద్యం బాటిళ్లను పొలాల్లోకి విసిరేస్తుండటంతో రైతులు, కూలీలు గాయపడుతున్నారని, ఇదేంటని ప్రశ్నిస్తే గొడవలకు దిగుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదే ప్రాంతంలో ఉన్న ఇస్కాన్ టెంపుల్‌కు శ్రీకాకుళంతో పాటు పలు ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు సైతం మందుబాబుల వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గ్రామస్తులు చెబుతున్నారు.

దేవాలయ సమీపంలోనా..



దేవాలయాలు, విద్యాసంస్థల సమీపంలో వైన్స్ షాపులు, బార్‌లు పెట్టకూడదు. అయినా ఇవేవీ పట్టించుకోకుండా ఇస్కాన్ టెంపుల్ సమీపంలో మద్యం షాపు పెట్టడం దారుణం. సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు తీవ్ర ఇబ్బందికి గురవుతున్నారు.

– సాధు శ్రీనివాసరావు, తెప్పరేవు, ఎచ్చెర్ల మండలం

షాపును తరలించాలి..



గ్రామానికి రావాలంటేనే భయపడాల్సిన పరిస్థితి నెలకొంది. మహిళలు, విద్యార్థులు, కూలి పనులకు వెళ్లే వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎక్కడెక్కడి నుంచో ఆకతాయిలంతా వచ్చి ఈషాపు వద్దే ఉంటున్నారు. ప్రభుత్వం స్పందించి షాపును తరలించాలి.

– తట్ట జ్యోతిప్రసాద్, తెప్పరేవు, ఎచ్చెర్ల మండలం